
keratam.in
www.digital.keratam.in
కెరటం
శనివారం, 15 ఏప్రిల్ 2023

# ప్రపంచం తెలంగాణ వైపు చూస్తోంది

- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ అద్భుతం
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణతో ప్రపంచం తెలంగాణ వైపు చూస్తోందని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా 125 అడుగుల కాంశ్య విగ్రహాన్ని ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు, అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వర్ రావు ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజు 125 అడుగుల విగ్రహాన్ని రూ.146.50 కోట్లతో నిర్మించి దళిత హృదయాలను, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాలను గెలిచి ప్రపంచాన్ని ఆకర్షించిన ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ కౌన్సిలర్లు పరమేష్ యాదవ్ రుక్మేందర్ బండారి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడడమే బీఎస్పీ లక్ష్యం

- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- ఘనంగా అంబేద్కర్ జయంతి, బీఎస్పీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

భారత రాజ్యాంగాన్ని కాపాడి పూర్తిస్థాయిలో అమలు పర్చడమే బీఎస్పీ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతిని,బీఎస్పీ 39వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు,అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక హక్కులు,అదేశిక సూత్రాలతో సమాన హక్కులను,రాజ్యాంగ ఫలాలు అందించారని కొనియాడారు. భారత దేశంలో అశోక చక్రం పరిపాలనే బీఎస్పీ అంతిమ లక్ష్యమని దానికి భారత రాజ్యాంగమే ఎజెండా అంశంగా ఈ దేశ సంపదను వనరులను,భూమిని సమస్త ప్రజలకు సమానంగా పంపిణీ చేయడమే అంబేద్కర్ ఆశయమని దాని కొరకు ఏ పార్టీ కూడ సాహసం చేయలేని విధానాన్ని పసిగట్టి బహుజనులందరికి న్యాయం జరగాలంటే భారత రాజ్యాంగమే ఎజెండా ఉండాలని ప్రకటించుకున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి,నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, చెనిగారపు నిరంజన్ కుమార్,మాలవత్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే మేటి అని, దక్షిణాఫ్రికా దేశాల రాజ్యాంగాల రూపకల్పనలో మన రాజ్యాంగం ఆదర్శంగా తీసుకో బడిందని, అటు అటువంటి రాజ్యాంగాన్ని కపడుకోవటం, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని నిలబెట్టడం ప్రతి దేశ భక్తుని కర్తవ్యం అని కొత్తగూడెంలోని న్యాయవాదులు పేర్కొన్నారు. అంబెద్కర్ జయంతి సందర్బంగా శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ గ్రంథాలయ మందిరంలో రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర గురించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్ లాల్ సాహూ, క్రీడల కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగంధర్, మహిళా ప్రతినిధి మనోరమ నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో కె.పుల్లయ్య, కె. పురుషోత్తం, భాగం మాధవరావు, మునిగడప వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీనివాస్, ఎన్. రాజేష్, సింగు ఉపేందర్, మల్లెల ఉషారాణి తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో ఇంకా జి.వి. హరిప్రసాద్, టి. ముకుంద రాజ్, సి.ఎన్.వి.నగేష్,శాఖ రామకృష్ణ, పి. నాగేశ్వర్ రావు, ఎర్రపాటి కృష్ణ, కొదుమూరు సత్యనారాయణ, ఉప్పారి రామచందర్, ఎర్ర శ్రీనివాస్, మౌనిక, హరి కురిమెల్ల, మేకల దేవేంద్ర, పి. రాజీవ్, కె. ప్రవీణ్, డి. రాజేందర్, అంబటి రమేష్, కనకమ్ చిన్ని కృష్ణ, గుమస్తాల సంఘం అధ్యక్షుడు కె.వెంకటేశ్వర రావు, పలువురు సీనియర్, మహిళ, యువ న్యాయవాదులు పాల్గొన్నారు.








# ప్రపంచ మేధావి అంబేద్కర్

- రాజ్యాంగం ద్వారానే భారతదేశ ప్రజలందరికీ హక్కులు
- రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కన్వీనర్, టిపిసిసి సభ్యులు జేబీ శౌరీ
- జిల్లా కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

2

# నిజమైన దేశభక్తుడు అంబేద్కర్..

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సీఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర శిబిరంలో అంబేద్కర్ చిత్రపటానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మంచిర్యాల డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సుజాతతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ రాజ్యాంగమనే మహా సూత్రాలను భరత జాతికి అందించి ఈ దేశం సమైక్యంగా, సమున్నతంగా, సమభావంగా, శక్తిమంతంగా ముందుకు సాగడానికి పద నిర్దేశం చేసిన దేశ భక్తుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని టిపిసిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కొనియాడారు. "నేను, నా దేశం.. ఈ రెండింటిలో నా దేశమే అత్యంత ముఖ్యమైనది' ఎంత గొప్ప మాటలు... ఇంత మంచి మాటలు బాబాసాహెబ్ అంబేద్కర్ కన్నా గొప్పగా ఎవరు చెప్పగలరంటు ఆయన గొప్పతనాన్ని వివరించారు. భారతదేశ ప్రజల స్థితి గతులను మార్చింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే అని ఆయన



అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో నేడు తలెత్తుకొని తిరుగుతున్నారంటే అది అంబేద్కర్ రాజ్యాంగం తోనే సాధ్యపడిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు సమానత్వం కలిపించి రాజ్యాంగంలో పొందుపరచడం అంబేద్కర్ దూరదృష్టి ఆలోచన అని కావున ప్రతి ఒక్కరూ



అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరిచి ఓటు విలువను తెలుసుకునేలా చేసి మంచి నాయకులను మంచి ప్రభుత్వాలను ఎన్నుకొని ప్రజలకు మంచి పాలన అందే విధంగా ఆ రకమైన పోరాటాలు కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మంచిర్యాల డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సుజాత, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ , టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, వడ్డే నారాయణరావు, వైరా నియోజకవర్గ నాయకులు బాలాజీ, ముదిగొండ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుల్లెట్ బాబు, మధిర మున్సిపల్ కార్పొరేటర్ ధనికుమార్, సేవా దళ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు, సోషల్ మీడియా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వీరాపురం రామలక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు అంజనీ, రాజీవ్, రాజశేఖర్, సురేష్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావి అంబేద్కర్

- రాజ్యాంగం ద్వారానే భారతదేశ ప్రజలందరికీ హక్కులు
- రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కన్వీనర్, టిపిసిసి సభ్యులు జేబీ శౌరీ
- జిల్లా కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోవడం చాలా సంతోషదాయకమని, ఈ భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్క పౌరుడు వారిని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, వారు భారతదేశానికి అందించిన భారత రాజ్యాంగం ద్వారానే భారతదేశ ప్రజలందరూ ఎంతో కొంత హక్కులు కలిగి ఉన్నారంటే అది కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందించి నటువంటి రాజ్యాంగం ద్వారానేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కన్వీనర్, టిపిసిసి సభ్యులు జేబీ శౌరీ, జిల్లా నాయకులు ఏనుగులు అర్జున్ రావు,ఏలూరి రాందాస్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు పెగల బిక్షపతి, కొత్తగూడెం టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ అలీ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్, హరి సింగ్, దుర్గా రావు, వినయ్, ఆదరి కొమరయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# డా.జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా డా.అంబేద్కర్ జయంతి

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డా.జీ.యస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రస్ట్ సభ్యులు రోగులకు పండ్లు పంచిపెట్టారు. అనంతరం ముత్తబాయ్ మెమోరియల్ వాలంటరీ ఆర్గనైజేషన్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేరళ సంవత్సరాది విషును పురస్కరించుకొని సూపర్ బజార్ సెంటర్లో అయ్యప్ప స్వామి భక్తులకు ఆల్పాహార పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజేందర్, ట్రస్టు సభ్యులు, అంజి, జోగారావు, జగడం కిరణ్, అర్షద్, ఆరెల్లి శ్రీనివాస్, శ్యామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోని అన్నివర్గాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్

## డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

యావత్ భారత దేశంలోని అన్ని మతాలకు, వర్గాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాలతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో



కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ ఎల్లప్పుడూ కులమతాలకతీకంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన వ్యక్తి అని అన్నారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించి, నేడు ఆవిష్కరణ జరుపుతున్నారన్నారు. నూతనంగా నిర్మించిన సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టడం గర్వకారణమన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరు సమాజ సేవ చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్వీఎన్ఎస్ ఆచార్యులు, బండి చిన్న వెంకటేశ్వర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కాల్వ ప్రకాశరావు, బీఆర్ఎస్ నాయకులు కాల్వ భాస్కర్, దాసరి నాగేశ్వరావు, కొత్తపల్లి సోమయ్య, రెడ్డిమళ్ల వెంకటేశ్వర్లు, ఎలకా రామస్వామి, మిరియాల వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, బుదే గిరి, జమాల్ సైదులు, గజ్జి శ్రీను, తెలంగాణ సురేష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

### అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత గద్దల రమేష్

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ మండల పరిధిలోని దంతేలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీలో శుక్రవారం భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సర్పంచ్ గద్దల రమేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫారెస్టర్ రేంజర్ ఆఫీసర్ అనిల్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్స్ కేంద్ర కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచన ఫలితమే భారత దేశ రాజ్యాంగం ఈ రోజున బడుగు బలహీన వర్గాల ప్రజలు ధైర్యంగా ఉన్నారంటే అందరితో సమానంగా దేశంలో హక్కు కలిగి ఉన్నారంటే దానికి కారణం అంబేద్కర్ అని అన్నారు దేశ ప్రజలందరినీ ఒకే తాటిపై నిలిపిన మహనీయుడు ఆయన జయంతిని పురస్కరించుకొని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ గమనాన్ని మార్చడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ఎంతటి కష్టమైన పనైనా చిత్తశుద్ధితో పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదని అంబేద్కర్ జీవితం నేర్పిస్తుందని అన్నారు. కుల వివక్ష ఎదుర్కొన్న ఎక్కడ వెనకడుగు వెయ్యలేదని ఆయన రచనలు ప్రపంచాన్ని ఆలోచింపజేశాయని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత మహా జ్ఞాని అని ఆయన గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నానని అన్నారు. మేకల్ని బలిస్తారు కానీ పులులని బలి ఇవ్వరు కాబట్టి పులుల్ల బ్రతకండి అని అనగారిన వర్గాల్లో ధైర్యం నింపారని అన్నారు. అంటరానితనం నిర్మూలన చివర వరకు పోరాడి అసమాన్యులుగా నిలిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కెవి రావు, అడ్వకేట్ అంబేద్కర్, హైకోర్టు అడ్వకేట్ కాటూరి సంజీవరావు, లైన్ ఇన్స్పెక్టర్ జినుగు నాగరాజు, నిమ్మల రాంబాబు, ఉపసర్పంచ్ వెంకట నరసమ్మ వార్డు సభ్యులు తాళ్ల శ్రీలత, లక్ష్మి, ఆశా వర్కర్ సుజాత, వి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ సిద్దెల శ్రీనివాస్, ఆరుద్ర, తాళ్ల రామారావు, మోత్కూరు శ్రీను, దాసరి వేణు, కొమ్ము మోహన్ రావు, పూర్ణ ,భాస్కర్, బుసిపాక వెంకటేష్, బర్ల బాబు, గద్దల వెంకటయ్య, కారుమంచి పిచ్చయ్య, కందుల వంశీ, జినుగు నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## మన దేశం సర్వ మతాల సమ్మేళనం

- టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ
- ఎడవల్లి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ పట్టణంలోని నటరాజ్ సెంటర్లో గల జామే మసీద్ నందు టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ భారత దేశం సర్వ మతాల సమ్మేళనం అని, ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లీం ఎంతో కటినమైన ఉపవాస దీక్షను భక్తి శ్రద్ధలతో పాటిస్తారు అని, సాయంత్రం ఉపవాసం విడిచిన తరువాత వారు ఆహారాన్ని తీసుకుంటారని, తనవంతుగా వారికి ఈరోజు ఆహారాన్ని అందించడం ఆనందంగా ఉంది అన్నారు. భక్తి మార్గంలో ఉపవాసం చేయడంతో పాటు ఆరోగ్యపరమైన ఉపయోగాలు ఉన్నాయని, ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తుంటారు. అన్ని మతపరమైన నిబంధనలను అనుసరించి జరుపుకుంటారు అన్నారు. ముస్లిం సోదరులు ఈ మాసం అంత పేదవారికి దాన ధర్మాలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఐఎన్టీయూసీ జలీల్, మైనారిటీ పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, పైడిపల్లి మనోహర రావు, కొండం వెంకన్న గౌడ్, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర రావు, నియోజకవర్గ సోషల్ మీడియా కో కోఆర్డనేటర్ షఫీ, జామ్ మసీద్ ప్రెసిడెంట్ ఫాయాజ్, సెక్రటరీ ఇబ్రహీం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.





## మహిళల పక్షపాతి అంబేద్కర్

- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

దేశంలో సగ భాగమైన మహిళలకు విద్య,ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహిళల పక్షపాతి అంబేద్కర్ అని బహుజన్ సమాజ్ పార్టీ యెర్రా కామేష్ కొనియాడారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం ఎదుట అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ చట్ట సభల్లో శ్రీలకు రిజర్వేషన్లు కావాలని హిందు కోడ్ బిల్లు పెడితే అప్పటి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని.అందుకు నిరసనగా ఆయన తన మంత్రి పదవికే రాజీనామా చేసి మహిళా పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారని,భారత దేశా నికి రెండు సంవత్సరాల పదకొండు నెలల పదేనిమిది రోజులు కష్టపడి రాజ్యాం గాన్ని రచించారని యువత అయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షు డు కోళ్ళ పూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కోలా మల్లికా,పట్టణ కార్యదర్శి కేతిని కుమారి,మర్థమ్మ,ఎర్రంశెట్టి రాజేశ్వరి,సరోజ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం
# ఎంతో మందికి స్ఫూర్తిదాయకం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం, ఆదర్శమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా సూచించిన మార్గంలో పయనించి నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శుక్రవారం రుద్రంపూర్‌లోని గౌతమ్‌పుర్ కమ్యూనిటీ హాలులో అంబేద్కర్ జయంతి సందర్భంగ జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 39(డి) ప్రకారం సమాన పనికి సమాన వేతనం లింగ బేధం లేకుండా స్త్రీ, పురుషులకు సమానంగా ఇవ్వాలని తెలియజేస్తుందని అని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం అనేది ప్రతి కార్మికుడి కనీస హక్కు అని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల ప్రయోజనాలను మరియు వారి శ్రేయస్సు కోసం పాటుపడాల్సిన బాధ్యత సంబంధిత యాజమాన్యంకు ఉంటుందని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఐడి కార్డులు, కనీస వేతనం, భద్రత ప్రాధాన్యత, ఈఎస్ఐ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఎన్.శంకర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ సీఎం.పి.ఎఫ్ ఎం. కనకమ్మ, హైకోర్టు న్యాయవాది పి.వీ.ఎస్ శాస్త్రి, సింగరేణి ట్రాన్స్ పోర్ట్ జనరల్ మేనేజర్ దామోదర్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది లక్కినేని సత్యనారాయణ, రాజమల్లు, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ జి. నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ,ఆర్తి మక్కడ్, అనుదీప్,2 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ జుబేదా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ 132వ జయంతి
# వేడుకల్లో పాల్గొన్న ఏడవల్లి

**శామ్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం పోస్టాఫీసు సెంటర్ నందు డాక్టర్ బి.అర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ పాల్గొని అంబేత్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడవల్లి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ నాయ్యవాధి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని, ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి, ఇతను కొలంబియ విశ్వవిద్యాలయం నుండి పి.హేచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి. యస్.సి పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవం సంపాదించాడన్నారు. నాయ్య,సామాజిక,ఆర్థిక శాస్త్రాల లో పరిశోధనలు చేశారని, మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పని చేశాడని గుర్తు చేశారు. తరువాత భారతదేశ స్వాతంత్ర్య పత్రికలను ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపకన కోసం కృషి చేశాడన్నారు. 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు, భారతదేశ చరిత్రలో చిరస్మణీయుడుగా నిలిచిన నాయకుడు, ఇతను చేసిన విశేష కృషికి అంబేత్కర్ పుట్టిన రోజును అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటారని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరా వు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, గుంటి జెగన్ మోహన్ రావు, కలిపాక సత్యనారాయణ, ఐఎన్టీయూసీ నాయకులు జెలిల్, లక్ష్మిదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, వెలెటి వెంకటేశ్వర్లు, చంద్రగిరి సత్యనారాయణ, రామ్ నాయక్, చంద్రకళ, పట్టణ నాయకులు భూక్యా శ్రీనివాస్, యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, మొద్దు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







## అత్తాపూర్‌లో అత్యాధునిక
## హెగ్డే ఫెర్టిలిటీ కేంద్రం ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

హైదరాబాద్‌లో ఐవిఎఫ్, అధునాతన సంతానసాఫల్య చికిత్సలను అందిస్తున్న ప్రముఖ సంతానసాఫల్య గొలుసుకట్టు సంస్థ హెగ్డే ఫెర్టిలిటీ, ఈరోజు హైదరాబాద్‌లో అత్యాధునిక 5వ సంతానసాఫల్య కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా అత్తాపూర్‌లోకి ప్రవేశించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజేంద్రనగర్, శాసనసభ్యులు, టి. ప్రకాష్ గౌడ్, టిసిఓజిఎస్, ప్రెసిడెంట్, ఎఫ్ఓజీఎస్ఐ మాజీ ప్రెసిడెంట్, డాక్టర్ శాంత కుమారి హాజరై కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్ర సంగీత, చికిత్స తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులైన దంపతులు, ప్రస్తుతం చికిత్స పొందుతున్న దంపతులు కార్యక్రమానికి హాజరైనారు. హెగ్డే ఫెర్టిలిటీ, క్లినికల్ డైరెక్టర్ మరియు చీఫ్ ఐవిఎఫ్, కన్సల్టెంట్, డాక్టర్ వందనా హెగ్డే మరియు అత్తాపూర్ శాఖ, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, క్లినికల్ హెడ్, డాక్టర్ షాలిని సింగ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హెగ్డే ఫెర్టిలిటీ ఒకే కప్పు క్రింద పూర్తి స్థాయి సంతానసాఫల్య చికిత్సలను అందిస్తున్నది. హెగ్డే ఫెర్టిలిటీకి హైదరాబాద్‌లో అత్తాపూర్‌తో పాటు మాదాపూర్, మియాపూర్, మలక్‌పేట్, సుచిత్రలో కేంద్రాలు ఉన్నాయి.




## హైరైజ్ ఏలీసియా ప్రీమియం 2 , 3
## బిహెచ్‌కె గేటెడ్ కమ్యూనిటీ వెంచర్

**హైదరాబాద్, ఏప్రిల్14(కెరటం ప్రతినిధి)**

నగరంలో, ప్రత్యేకించి హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలోని గ్రోత్ కారిడార్‌లో ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌లను నిర్మించి కస్టమర్ల నుండి ప్రశంసలతో రెండున్నర దశాబ్దాల విశేషానుభవం ఉన్న ప్రతిష్టాత్మక డెవలపర్ అయిన హైరైజ్ డెవలపర్స్, కోకాపేట్ వద్ద గోల్డెన్ ట్రయాంగిల్‌కు నడిబొడ్డున 4 ఎకరాల సువిశాలమైన విస్తీర్ణంలో తాజాగా ప్రీమియం 2,3 బిహెచ్‌కె గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లోకి ప్రవేశిస్తున్నట్లుగా అశోక్ బెస్ట్ వెస్ట్రన్‌లో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో గ్రూప్ ప్రకటించింది. 371 ప్రీమియం అపార్ట్‌మెంట్‌లు మరియు క్లబ్ హౌస్‌లతో సహా విలాసవంతమైన సౌకర్యాలతో గ్రౌండ్ ప్లస్‌తో కలిపి తొమ్మిది అంతస్తులతో మూడు ఎత్తైన టవర్లు ఈ వెంచర్‌లో భాగంగా ఉంటాయి

25 సంవత్సరాల ఉమ్మడి రియల్టీ అనుభవం ఉన్న హైరైజ్ డెవలపర్స్ నగరంలో అనేక రెసిడెన్షియల్, కమర్షియల్ మరియు విల్లా ప్రాజెక్ట్‌లను విజయవంతంగా అభివృద్ధి చేశారు మరియు వాగ్దానం చేసిన సమయానికే కస్టమర్లకు అందజేసిన ట్రాక్ రికార్డును కలిగివున్నారు. నిర్మాణ పరిశ్రమలో ఎంతో కీలకమైనటువంటి ప్రాజెక్ట్ నిర్వహణ, నిర్మాణ-సాంకేతికత, న్యాయ వ్యవహారాలు మరియు కార్యకలాపాలలో గ్రూప్ అపారమైన అనుభవాన్ని కలిగివుంది.

